# స్కాంల కాంగ్రెస్‌ను బొందపెట్టండి



ముంజంపల్లిలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు గొర్రె పిల్లను బహూకరిస్తున్న గొల్ల,కుర్మలు

- వాళ్లకు అధికార దాహం తప్ప అభివృద్ధిపై ఎజెండానే లేదు
- నమ్మితే మోస పోతం..
- మరోసారి ఆశీర్వదించండి.. ఆత్మబంధువుగా ఉంటా
- మంత్రి కొప్పుల ఈశ్వర్
- పలు గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర

వెల్గటూర్, అక్టోబర్ 18: 'కాంగ్రెస్ దేశాన్ని, రాష్ర్టాన్ని పాలించి చేసిందేమీ లేదు. ప్రజలను నిండా ముంచింది. అభివృద్ధిని విస్మరించి అవినీతికి పాల్పడింది. అలాంటి స్కాంల పార్టీని ప్రజలు బొందపెట్టాలని' మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఆ పార్టీ నాయకులకు అధికార దాహం తప్ప అభివృద్ధిపై ఎజెండా ఉందా..? నోరు తెరిస్తే చాలు అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నరు. ఆరు గ్యారెంటీలంటూ కొత్త ఎత్తుగడలతో వస్తున్నరు..? ఇంకా నమ్ముదామా..? అంటూ ప్రశ్నించారు. బుధవారం ఎండపల్లి మండలం మారేడుపల్లి, ఉండేడ, ముంజంపల్లిలో ప్రజా ఆశీర్వాదయాత్ర చేశారు. ఆయా గ్రామాల్లో మంత్రికి మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమాత్యుడు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. అంతకు ముందు కొత్తపేటలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలు రెండూ రెండేనని, అధికారం కోసం ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నాయని దుయ్యబట్టారు. వాళ్లది అధికార యావ అయితే.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తాము అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. తెచ్చుకున్న తెలంగాణను తొమ్మిదేండ్లలోనే అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే నంబర్‌వన్‌గా నిలుపుకున్నామని ఉద్ఘాటించారు. రాష్ర్టాన్ని 50ఏండ్లకు పైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ, మళ్లీ ఒక్క ఛాన్స్ ఇవ్వాలని వస్తున్నదని, ఏనాడైనా వాళ్లు దళితులను అభ్యున్నతిలోకి తేవాలన్న ఆలోచన చేశారా..? అని ప్రశ్నించారు. దళితులను కేవలం ఓటు బ్యాంక్‌గానే చూశారే తప్ప వారిని బాగు చేయాలనే కనీస సోయి కూడా లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభివృద్ధి కోసం రూ.21 వేల కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. దళిత బంధు పథకంతో కుటుంబాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామాల్లోకి వస్తే ఎక్కడికక్కడ నిలదీయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వారి పాలనలో ఇలాంటి పథకాలు ఎందుకు తేలేదో ప్రశ్నించాలని సూచించారు. 'ఓ మంత్రిగా కాకుండా ఓ సాధారణ వ్యక్తిగా ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తున్న నన్ను మరొకసారి ఆశీర్వదించండి. మిమ్ములను కడుపులో పెట్టుకుని చూసుకుంటానని' ప్రజలకు పిలుపునిచ్చారు. ఇక్కడ సర్పంచ్‌లు గందం లక్ష్మీనారాయణ, పల్లె అశోక్, సుదగోని లావణ్య-శ్రీనివాస్, పాలకుర్తి ఎంపీపీ వ్యాళ్ల అనసూర్య-రాంరెడ్డి, ప్రముఖ ఎన్ఆర్ఐ వ్యాళ్ల హరీశ్‌రెడ్డి, వెల్గటూర్ వైస్ ఎంపీపీ కవిత-దేవేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ వ్యాళ్ల అనిత, ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు సింహాచలం జగన్, మండల యువత అధ్యక్షులు బిడారి తిరుపతి, రామగిరి మల్లేశ్, నాయకులు మూగల సత్యం, జీరెడ్డి మహేందర్‌రెడ్డి, రామడుగు రాజేశం, కోడి గంగయ్య, మ్యాన రాయమల్లు, సంజీవ్ యాదవ్, అరికిల్ల మహేందర్, చింతల తిరుపతి, చుంచు మల్లేశ్, చొంపదండి సురేందర్, మంగ, అంజీ, రాజేశం, రామయ్య, కోల చరణ్, సతీశ్, రామయ్య, సుందర్, మహిళలు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు



బండలింగాపూర్‌లో మహిళ ను ఓటు అభ్యర్థిస్తున్న కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి డా. సంజయ్ కల్వకుంట్ల

- వారితో అయ్యేది లేదు.. పోయేది లేదు
- బీఆర్ఎస్‌తోనే సబ్బండవర్గాల సంక్షేమం
- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కల్వకుంట్ల
- బండలింగాపూర్‌లో ఎన్నికల ప్రచారం

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 18: ఇన్నాళ్లూ ఇటువైపు కన్నెత్తి చూడని ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని గ్రామాలల్ల తిరుగుతున్నరు. ఓట్ల కోసం ఏదేదో చెబుతున్నరు. ఆచరణ సాధ్యంకాని హామీలు ఇస్తున్నరు. వాళ్లతో అయ్యేది లేదు.. పోయేది లేదు. వారి మాటలు నమ్మితే మోసపోవడం ఖాయం' అని కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తోనే సబ్బండవర్గాలకు మేలు జరుగుతుందని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. బుధవారం రాత్రి మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ప్రత్యేక రాష్ట్రం రాక ముందు జరిగిన అభివృద్ధి, తెలంగాణ ఏర్పాటు తర్వాత జరిగిన అభివృద్ధి మధ్య తేడాను గుర్తించాలన్నారు. ఆరు దశాబ్దాల్లో జరుగని అభివృద్ధి సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లలో చేసి చూపించారని కొనియాడారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే అది సీఎం కేసీఆర్ పరిపాలన దక్షతకు నిదర్శనమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అందరూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఇక్కడ సర్పంచ్ జంగిటి అంజయ్య, వైస్ ఎంపీపీ పోతుగంటి రాజేందర్, ఉపసర్పంచ్ చెప్యాల రాజం, బీఆర్ఎస్ నాయకులు కందరి ప్రతాప్‌రెడ్డి, ఇట్టెడి భూమారెడ్డి ఉన్నారు.



కరీంనగర్‌లో ఎంపీటీసీ గుగులోత్ సుజాత-వినోద్ నాయక్ దంపతులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్

## బీఆర్ఎస్‌లోకి కోనాపూర్ ఎంపీటీసీ

- కరీంనగర్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరిక

కొడిమ్యాల, అక్టోబర్ 18: కోనాపూర్ కాంగ్రెస్ ఎంపీటీసీ సభ్యులు గుగులోత్ సుజాత-వినోద్ నాయక్ బీఆర్ఎస్‌లో చేరారు. బుధవారం కరీంనగర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో గులాబీ గూటికి రాగా, వీరికి మంత్రి కేటీఆర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే ఎంపీటీసీ పరిధిలోని కోనాపూర్, సూరంపేట, గంగారాంతాండ గ్రామాలకు చెందిన 50 మంది నాయకులు పార్టీలో చేరగా, వారికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కండువా కప్పి ఆహ్వానించారు. ఇక్కడ కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు ఉన్నారు.



మల్యాల: పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్

# కాంగ్రెస్‌కు రైతులంటే కండ్లమంట

- సాగుకు మూడు గంటల కరెంట్ ఎట్ల సరిపోతదో రేవంత్ చెప్పాలి
- స్వరాష్ట్రంలోనే తెలంగాణ సస్యశ్యామలం
- సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్ కుమార్
- మల్యాలలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరు

మల్యాల, అక్టోబర్ 18: దేశాన్ని, రాష్ర్టాన్ని ఏండ్లకొద్ది పాలించి నిండా ముంచిన కాంగ్రెస్, ఇపుడు తెలంగాణ రైతులు సంతోషంగా ఉంటే కండ్లు మండించుకుంటోంది. సాగు బంగారం కావాలని బీఆర్ఎస్ సర్కారు వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తుంటే పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వంకర మాటలు మాట్లాడుతున్నడు. వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలని అంటున్నడు. సేద్యానికి మూడు గంటల విద్యుత్ ఎట్లా సరిపోతదో రేవంత్ చెప్పాలి' అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మల్యాల మండల కేంద్రంలోని సాయి శ్రీ ఫంక్షన్ హాల్‌లో మైనార్టీ సంఘ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మానాల గ్రామ శివారులో లక్ష్మీనరసింహస్వామి ప్రాంగణంలో నిర్వహించిన మల్యాల మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై, మాట్లాడారు. సమైక్య పాలనలో కరువు ప్రాంతంగా ఉన్న తెలంగాణను అనేక ప్రాజెక్టులు నిర్మించి పుష్కలంగా నీరందించి సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చేందుకు 24 గంటల ఉచిత విద్యుత్తును అందజేస్తుంటే, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంటు సరిపోతుందని రైతులపై ఉన్న తన అక్కసును వెళ్లగక్కారని మండిపడ్డారు. కొంతమంది రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పనిగట్టుకొని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పిస్తున్నారని, ఈ క్రమంలో కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులపై బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామాల్లో చర్చలు పెట్టి చైతన్యవంతం చేయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బండారు నరేందర్ రావు, డాక్టర్ అమిత్ కుమార్, సురేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్, జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, సహకార సంఘాల అధ్యక్షులు ఐలనేని సాగర్ రావు, బోయినపల్లి మధుసూదన్ రావు, ముత్యాల రామలింగారెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, నాయకులు నెల్ల రాజేశ్వర్ రెడ్డి ఉన్నారు.

# మరోసారి ఆశీర్వదించండి..

- భారీ మెజార్టీతో గెలిపించండి
- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ సతీమణి రాధిక, జడ్పీ చైర్‌పర్సన్ వసంత
- బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులకు ఆహ్వానం



జగిత్యాల జిల్లా కేంద్రంలోని 34 వార్డులో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ సతీమణి రాధిక, జడ్పీ చైర్‌పర్సన్ వసంత

జగిత్యాల టవర్ సర్కిల్, అక్టోబర్ 18: జగిత్యాల ఎమ్మెల్యేగా డా. సంజయ్‌కుమార్‌ను మరోసారి ఆశీర్వదించాలని, భారీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ సతీమణి రాధిక, జడ్పీ చైర్‌పర్సన్ వసంత కలిసి జగిత్యాల పట్టణంలోని 34వ వార్డులో బుధవారం రాత్రి ప్రచారం చేశారు. వార్డులో చేసిన అభివృద్ధిని, అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఎన్నికలు వచ్చాయని పట్టణంలో తిరుగుతున్న ప్రతిపక్ష పార్టీలను నమ్మవద్దని సూచించారు. వారు చెప్పేవన్నీ అబద్ధాలేనని, నమ్మితే మోసపోతారన్నారు. బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని, కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలని కోరారు. ఇక 34వ వార్డుకు చెందిన చిట్ల మల్లేశం, తాడెపు మల్లేశం, జంగిలి మహేశ్, కొక్కు రవి, ఒడ్నాల రాజేందర్ కాంగ్రెస్‌ను వీడి కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యే సతీమణి రాధిక కలిసి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరి వెంట స్థానిక కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.